## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ : బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ భీమ లింగప్ప తెలిపారు. నేడు ఉదయం 10 నుంచి 10 : 30 గంటల వరకు హబీబ్ నగర్, మసీద్, పవర్‌నగర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో.. 10 : 30 నుంచి 11 గంటల వరకు, జేయూఎన్ఎన్ యూఆర్ఎం కాలనీ, డంపింగ్ యార్డ్ ప రిసర ప్రాంతాల్లో.. సాయంత్రం 3 నుంచి 3 : 30 గం టల వరకు, కేపీహెచ్‌బీ కాలనీ 15వ ఫేజ్, కాలనీ 4వ ఫేజ్ మసీద్, మహేంద్ర అపార్ట్‌మెంట్, కాలనీ 4వ ఫేజ్ ఎల్ఐజీ గృహాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

శేరిలింగంపల్లి : నల్లగండ్ల సబ్‌స్టేషన్ పరిధిలో లెవెన్ కె.వి. ఫీడర్ పనుల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు తెలిపారు. మధ్యా హ్నం ఒంటిగంట నుంచి 3 గంటల వర కు గోపనపల్లి తండా, ఎన్టీఆర్ నగర్, గోపనపల్లి గ్రామం, జవహర్ నవోదయ ప్రాంతాలు, గచ్చిబౌలి సబ్ స్టేషన్ పరిధిలో.. గచ్చిబౌలి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు ఖాజాగూడ అట్లాంటిక్ అపార్ట్‌మెంట్, వీకర్ సెక్షన్ కాలనీ, ఖాజాగూడ విలేజ్, ఓక్రిట్ స్కూల్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నారు.

మాదాపూర్ : ఫీడర్ మరమ్మతుల కారణంగా హఫీజ్‌పేట్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ దీప్తి తెలిపారు. 11 కె.వి. ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, బీహెచ్‌ఈఎల్ హెచ్ఐజీ ఉషోదయ ఎన్‌క్లేవ్, మైత్రి నగర్ ప్రాం తాల్లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, 11 కె.వి. మార్తాండ నగర్ పీడర్ పరిధిలోని మార్తాండ నగర్, న్యూ హఫీజ్‌పేట్ ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు, 11 కె.వి. హనుమాన్ టెంపుల్ ఫీడర్ పరిధిలోని మదీనాగూడ విలేజ్ పార్ట్, మదీనా గూడ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3:30 నుంచి 4 గంటల వరకు, 11 కె.వి. మార్కెట్ ఫీడర్ పరిధిలోని సీఎం తోట, శిల్ప గార్డెన్, ప్రేమనగర్ బీ – బ్లాక్, వేసేళ్ళ వుడ్స్ హెచ్ టీ సర్వీస్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి 11 గం టల వరకు, 11 కె.వి. ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, మదినా గూడ ల్యాండ్ మార్క్ రెసిడెన్సీ వంటి ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి 3:30 గంటల వరకు సరఫరా ఉండదు.

మియాపూర్ : 11 కె.వి. వినాయక నగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతు కారణంగా శాతవాహన నగర్ రాంకీ విల్లా భాగ్యనగర్ కాలనీ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, 11 కె.వి. వెస్టిన్ హిల్స్ ఫీడర్ పరిధిలో అడ్డగుట్ట రోడ్ నం. 1 నుంచి 7 వరకు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు, జన్మభూమి ఫీడర్ పరిధిలో జన్మభూమి కాలనీ కమలమ్మ కాలనీ ఖాజా నగర్ మహావీర్ కాలనీ, డీ టీ కాలనీ ఇండ్లలో ఉదయం 10 నుంచి 10 : 30 గంటల వరకు, హెచ్ఎంటీ హిల్స్ ఫీడర్ పరిధిలో హెచ్ఎంటీహిల్స్ ప్రగతి నగర్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు భాగ్యనగర్ ఏఈ శుక్రవారం తెలిపారు.

# ప్రభుత్వం స్పందించి పనులు చేపట్టాలి



కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు



ప్రగతినగర్ లోని అంబీర్‌చెరువు పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, అరికపూడి గాంధీ

కేపీహెచ్‌బీ కాలనీ, మే 30 : ఫతేనగర్ బ్రిడ్జి శిథిలావస్థకు చేయడం వల్లే గతంలో బ్రిడ్జి నిర్మాణం కోసం మాజీ మంత్రి కేటీఆర్ నిధులు కేటాయించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే బ్రిడ్జి కూలి ఇద్దరికీ గాయాలయ్యాయన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బ్రిడ్జి, అండర్ పర్స్ నిర్మాణ పనులను చేపట్టాలని కోరారు లేనిపక్షంలో బ్రిడ్జి వద్ద ప్రజలతో కలిసి ధర్నా చేస్తానని హెచ్చరించారు.

### ప్రజలకు అండగా ఉండాలి..

కాంగ్రెస్ నాయకులుప్రజలను వేధిస్తున్నారని, వారి ఆగడాలను అడ్డుకుంటూ ప్రజలకు అండగా నిలబడాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. బీఆర్ఎస్, మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ఎలాంటి అరాచకాలు జరగలేదని, నిరుపేదలకు అండగా ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల తీరుతో ప్రజలు విసుగెత్తి పోయారని, నిత్యం అందుబాటులో ఉండి వారికి అండగా నిలబడి ధైర్యం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో – ఆర్డినేటర్ సతీశ్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, మందడి శ్రీనివాసరావు, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీశ్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రవణ్ కుమార్ ఉన్నారు.

### అంబీర్‌చెరువును పర్యావరణ వనరుగా అభివృద్ధి చేస్తాం


దుండిగల్ : అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు పర్యావరణ వనరుగా అభివృద్ధి చేస్తామనీ బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువును ఎమ్మెల్యే , శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శాఖ అధికారులు పనులపై సమీక్ష నిర్వహించారు.చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రగతి నగర్ నుంచి వచ్చే మురికినీటిని చెరువులో కలువకుండా దారి మళ్లించి శంషిగూడ ఔట్‌లెట్‌లో కలిపి కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని, రూ.90 లక్షలతో రూపొందించిన పనుల ప్రణాళికను త్వరగా చేపట్టి, వర్షాకాలంలోపే పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. చెరువు నీటి నిల్వ సామర్థ్యం, శుభ్రత, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ నిధులు, అనుమతుల కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ శాఖ డీఈఈ నరేంద్ర, ఏఈఈ లక్ష్మీనారాయణ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు సాంబశివా రెడ్డి, స్టాలిన్ రెడ్డి, శ్రీకర్ గుప్తా, అర్పిత, శిల్ప, స్థానికులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం




మియాపూర్, మే 30 : తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచారని వివేకానంద నగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు ఎన్నికల్లో అఖండ మెజార్టీతో కేసీఆర్ మళ్లీ సీఎం గా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. డల్లాస్ రజతోత్సవ సభలో భాగంగా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గాదరి కిశోర్, క్రాంతి కిరణ్ లతో కలిసి రంగారావు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికసంఖ్యలో ఎన్నారైలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

## బాలమురుగన్ ఆలయ వార్షికోత్సవం



జీడిమెట్ల, మే 30 : సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో తమిళయన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొట్టాయి స్వామి అధ్యక్షతన, అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలమురుగన్ ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. శివనాగ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనను వేద పండితుల చేతుల మీదుగా నిర్వహించారు. వేడుకలకు బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ హాజరై స్వామి వారికి పూజలు చేశారు. కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ ముఖ్య నాయకులు, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.గణేశన్, జనరల్ సెక్రటరీ కె. చిన్న స్వామి,ట్రెజరర్ టి.భాస్కర్, జాయింట్ సెక్రటరీ ఎస్. ఆనందం , భక్తులు పాల్గొన్నారు.

# వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

మియాపూర్, మే 31 : వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సూచించారు. చక్కని జీవనశైలి, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. నాగార్జున ఎన్‌క్లేవ్ కాలనీ పార్క్‌లో ఏషియా సాఫ్ట్‌వేర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ శుక్రవారం ప్రారంభించారు. ఓపెన్‌జిమ్ ఏర్పాటుకు సంస్థ ముందుకు రావడం అభినందనీయమని, స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలు చేయూతనందించాలని కోరారు. పరికరాలను ఉపయోగించుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు. కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పద్మనాభయ్య, హనుమరెడ్డి, కాలనీ వాసులు, రామకృష్ణ వర్మ, రమణ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటేశ్వరావు, శివ, లక్ష్మి, గోపాలకృష్ణ, సురపురాజు, సుబ్బరాజు పాల్గొన్నారు.



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 30 : కూకట్‌పల్లి ( కేపీహెచ్‌బీ కాలనీ ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు ( కేజీ – రూపాయలు ) కింది విధంగా ఉన్నాయి. టమాట 15, వంకాయ 18, బెండకాయ 40, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 12, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 28, కాలీఫ్లవర్ 23, దొండ 15, చిక్కుడు 65, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 45, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 15, సోరకాయ 12, పొట్లకాయ 23, కందగడ్డ 55, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 22, మామిడికాయ (1) 15 నుంచి 20, అరటికాయ 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరం గడ్డ 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## కళానిలయం నృత్య సంస్థ వార్షికోత్సవం



నృత్య పోటీల్లో బహుమతులు పొందిన చిన్నారులతో వక్తలు

తెలుగు యూనివర్సిటీ : జాతీయ స్థాయి నృత్య పోటీల్లో ప్రముఖ నృత్య గురువు అక్కుల శ్రీనివాస్ శిష్యబృందం అద్భుతమైన ప్రదర్శనలతో బహుమతులను సాధించారు. కళా నిలయం సాంస్కృతిక, నృత్య సంస్థ 40వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి నృత్య పోటీలు నయనానందకరంగా సాగాయి. నృసింహ కూచిపూడి నాట్యభారతి మణికొండ బృందం ప్రదర్శన మహిషాసుర మర్ధిని నృత్య నాటిక, నృత్యాది అనే జంట నాట్యానికి ప్రథమ బహుమతులు, బ్రహ్మాంజలి అనే నృత్యాంశానికి రెండో బహుమతి, ప్రహ్లాద పట్టాభిషేకానికి మూడో బహుమతి, 10 జ్యూరీ అవార్డులు అందుకున్నారు. కళా భారతి ప్రాంగణంలో జరిగిన విజయోత్సవాలకు మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వార్డుమెంబర్ సాయిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కిరణ్, దిలీప్, రామకృష్ణ పాల్గొని ఔత్సాహిక కళాకారులను సన్మానించారు.

## జీవన విధానమే నాట్యం



డైరెక్టర్ అరబిందర్‌సింగ్‌ను సన్మానిస్తున్న బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, దాసోజు వాసుకి శ్రీనివాస్

రవీంద్రభారతి, మే 30 : నాట్య శిల్పి ఆర్ట్స్ అకాడమీ 35వ నాట్య శిక్షణ శిబిరం ముగింపు సమావేశం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా పూర్వ బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డిజిటల్ కంట్రోల్స్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎస్. అరబిందర్‌సింగ్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేశారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో సన్మానించారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ.. నాట్యం కళ మాత్రమే కాదు, అది పిల్లల్లో వ్యక్తిత్వ వికాసానికి మూలం అని, బుద్ధుని జీవితం గురించి పిల్లల ప్రదర్శన చూసిన తర్వాత, వారి ప్రతిభపై మాకెంతో నమ్మకం కలిగిందన్నారు. పిల్లల్లో నైపుణ్యాలు వెలికితీయడానికి ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్వహించే శిబిరాలు అత్యవసరమన్నారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు దాసోజు వాసుకి శ్రీనివాస్, కార్పొరేటర్ కళావతి లక్ష్మీబాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు బీసీలను మోసగిస్తున్నాయి..

కాచిగూడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసగిస్తున్నాయని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ ఆరోపించారు. కుల గణనతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్, బీజేపీ లు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. బీసీ సంఘాల ఐక్యవేదిక అంబర్ పేట అసెంబ్లీ అధ్యక్షుడు పి.వెంకట్ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ సమావేశంలో ముఖ్య అతిథిగా రాజేందర్ పటేల్ గౌడ్ హాజరై మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం బీసీలందరూ ఏకతాటిపై ఉంటూ, ఐక్యంగా పోరాడినప్పుడే మనుగడ సాధ్యమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి భీమగౌని కృష్ణగౌడ్, ఈశ్వర్ పాల్గొన్నారు.


## గోవధ నిషేధం

అంబర్‌పేట : గోవులు, ఒంటెలను వధించడం, రవాణా చేయడం నిషేధమని కాచిగూడ ఏసీపీ వై.హరీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. బక్రీద్‌ను పురస్కరించుకొని అంబర్‌పేట, కాచిగూడ పీఎస్‌ల పరిధిలో పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి విధివిధానాలను తెలియజేశామని పేర్కొన్నారు. గోవులను తరలించకుండా విశాల్ వద్ద, గోల్నాక కొత్త బ్రిడ్జి వద్ద చెక్ పోస్టులు పెట్టామని తెలిపారు. చెక్‌పోస్టు వద్ద వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ఆవుల రవాణాను తనిఖీ చేస్తారని వెల్లడించారు. రెచ్చగొట్టే పోస్టులు వాట్సాప్‌లో వస్తే దాన్ని ఫార్వర్డ్ చేసే ముందు ఆలోచించాలని సూచించారు. పోలీసు పెట్రోలింగ్ పెంచామన్నారు. అనుకోని ఘటనలు జరిగినా దగ్గరలోని పీఎస్‌లో ఫిర్యాదు చేయాలని , 100కు గానీ, బక్రీద్ కంట్రోల్ రూంనం. 8712661155కు సమాచారం ఇవ్వాలని కోరారు.

### సమస్యల పరిష్కారమే ధ్యేయం

అబిడ్స్, మే 30: ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ నిరంతరం కృషి చేస్తుందని శాఖ కార్యదర్శి కురాడి శ్రీనివాస్, కోశాధికారి జే బాలరాజులు అన్నారు. గురువారం నీలోఫర్ హాస్పిటల్ పారామెడికల్ యూనిట్ ఎన్నికలను ఎన్నికల అధికారి ఖలీద్ అహ్మద్, స హాయ ఎన్నికల అధికారి ఏవీ శ్రీధర్ నా యు డు లు నిర్వహించారు. ఎన్నికలలో నిలోఫర్ హాస్పిటల్ పారామెడికల్ యూనిట్ అధ్యక్షుడిగా జే ఆల్బర్ట్ బెన్నీ, ఉపాధ్యక్షుడిగా వై నాగరాజు, కార్యదర్శిగా సీహెచ్ రామకృష్ణ, సం యుక్త కార్యదర్శిగా కే వెంకటమ్మ, కోశాధికారిగా వి. సత్య, కార్యవర్గ సభ్యులుగా రిజ్వాన్ అలీ, జి. సుధీర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు వివరించారు. అనంతరం నాంపల్లిలోని జిల్లా శాఖ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నికైన యూనిట్ కార్యవర్గానికి జిల్లా శాఖ కార్యదర్శి కురాడి శ్రీనివాస్, కోశాధికారి బాలరాజులు నియామక పత్రాలు అందించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో హైదరాబాద్ జిల్లా శాఖ నిరంతరం ముందుంటుందని అన్నారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు ఈ కిరణ్‌రెడ్డి, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ మాజీ కార్యదర్శి ప్రభాకర్, పీఆర్ఓ వహీద్ తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి



ఎంటామాలజీ సిబ్బంది కాలనీ వాసులతో హైదర్‌నగర్ కార్పొరేటర్ శ్రీనివాసరావు

మియాపూర్, మే 30 : దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని హైదర్‌నగర్ కార్పొరేటర్ శ్రీనివాసరావు కోరారు. ఫాగింగ్, రసాయనాల పిచికారీ చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సమతా నగర్‌లో ఎంటామాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా పనులను కార్పొరేటర్ ప్రారంభించారు.నీరు నిల్వఉండే ప్రాంతాలు, చెరువు పరిసర ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. అలీ తలాబు కట్ట మైసమ్మ పరిసరాల వద్ద కాలనీ వాసులతో కార్పొరేటర్ శ్రీనివాసరావు పర్యటించారు. కట్ట వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పరిష్కరించాల్సిన సమస్యలపై చర్చించారు. వాకింగ్ ట్రాక్ గా తీర్చిదిద్ది మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు కాలనీవాసులు పాల్గొన్నారు.

**దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలి**

బాలానగర్, మే 30 : క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు కృషి చేయాలని ఎంటామాలజీ సిబ్బందికి బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం బాలానగర్‌లో ఎంటామాలజీ నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి కార్పొరేటర్ హాజరయ్యారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఫాగింగ్ నిర్వహణ సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఫాగింగ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు వ్యాపిస్తాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటామాలజీ ఏఈ తేజస్విని, స్థానికులు పాల్గొన్నారు.



దోమల నివారణకు సమగ్రంగా ఫాగింగ్ నిర్వహించాలని ఎంటామాలజీ సిబ్బందికి సూచిస్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ కలెక్టరేట్ : బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. 2025–26 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ (డే స్కా లర్) పాఠశాలల్లో ప్రవేశం కోసం 5 నుంచి 6 ఏండ్లలోపు షెడ్యూల్డ్ కులాల బాల బాలికల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. అభ్యర్థులు జిల్లా వాస్తవ్యులై ఉండాలని, నివాసం, కులం, ఆదాయ ధ్రువ పత్రాలు మీ– సేవ ద్వారా పొందాలని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000/ లోపు గ్రామీణ ప్రాంతాల వారికి, రూ.2,00,000 లోపు పట్టణ ప్రాంతాల వారికి ఉండాలని సూచించారు. ఒక్క కుటుంబం నుంచి ఒక్క విద్యార్థి మాత్రమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద అవకాశం ఉంటుందని, విద్యార్థి 01-06-2025 నాటికి 5 నుంచి 6 సంవత్సరాలు ఉండాలని తెలిపారు. జూన్ 1 నుంచి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు ఫాంలు లభిస్తాయని, పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 16 మధ్యాహ్నం 3 గంటలలోపు నేరుగా అందించాలని, తర్వాత స్వీకరించబడవని, జూన్ 20న విద్యార్థుల ఎంపికకు డ్రా తీస్తామని అన్నారు. ఆర్ఎస్ ఉన్నత పాఠశాల(చింతల్), బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల (కుషాయిగూడ), బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల(కూకట్‌పల్లి), పద్మశ్రీ ఉన్నత పాఠశాల(బోడుప్పల్) పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## 3 నుంచి రెవెన్యూ సదస్సులు

మేడ్చల్ కలెక్టరేట్, మే 30 : భూ సమస్యల పరిష్కారం కోసం జూన్ 3 నుంచి జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని మేడ్చల్, శామీర్‌పేట్, ఘట్‌కేసర్, మూడుచింతలపల్లి, గండిమైసమ్మ దుండిగల్ మండలాల్లో గ్రామాల వారీగా ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులు జరుగుతామని అన్నారు. గ్రామాల ప్రజలు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించాలని, జిల్లా ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.